మందమర్రిలో బీఆర్ఎస్ నాయకుల ప్రచార ర్యాలీ

చెన్నూర్ గడపగడపకూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జన్నారం : నాయకులతో మాట్లాడుతున్న జాన్సన్‌నాయక్

ఆసిఫాబాద్ టౌన్ : గుండి గ్రామంలో..

రెబ్బెన : గోలేటిలో..

ఈశ్వర్‌ను ఎంపీగా గెలిపించాలి

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నస్పూర్ సంఘమల్లయ్యపల్లెలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చెన్నూర్, మే 7 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. చెన్నూర్ పట్టణంలోని 15,16వ వార్డుల్లోని కొత్తగూడెం కాలనీ, విశ్వకర్మ కాలనీ, పాత సినిమా టాకీస్ ఏరియాల్లో మంగళవారం గడపగడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ నవాజుద్దీన్, కౌన్సిలర్లు రేవెల్లి మహేశ్, తుమ్మ రమేశ్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, జడల మల్లేశ్, అరిఫ్, నెన్నెల భీమయ్య, భారతి, తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిలో..

మందమర్రి, మే 7: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో 11 నుంచి 18 వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం, ర్యాలీలతో హోరెత్తిస్తున్నారు. సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైన తీరును ప్రజలకు వివరిస్తూ, ప్రచార కరపత్రాలను అందజేస్తున్నారు. అలవికానీ హామీలతో నమ్మించి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మోసపూరిత విధానాలను ప్రజలకు వివరిస్తూ వారిలో చైతన్యాన్ని నింపుతున్నారు. మార్కెట్, ఒకటో జోన్, శ్రీపతినగర్, దీపక్‌నగర్, పాతబస్టాండ్, యాపల్, రామన్ కాలనీ, విద్యానగర్, శాంతినగర్ కాలనీల్లో ఓట్లు అభ్యర్థించారు. బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, బండారు సూరిబాబు, బడికెల సంపత్, కల్లోజు అనిల్ కుమార్, రామ్ వేణు, మొగురం శ్రీనివాస్, నవీన్, గిరి, శ్రీకాంత్, మహిళా నాయకులు అమృత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

నస్పూర్‌లో..

నీసీసీ నస్పూర్, మే 7 : నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు సంఘమల్లయ్యపల్లెలో నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ యువ నాయకుడు విజిత్‌రావు.. నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. తెలంగాణ ఇంటి పార్టీ బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి మేరుగు పవన్‌కుమార్, కౌన్సిలర్ వంగ తిరుపతి, నాయకులు గట్టయ్య, గరిసె రామస్వామి, కుందుల ప్రశాంత్, దగ్గుల మధు, గర్రె భీమయ్య, జాడి భానుచందర్, పెరుక సత్తయ్య, కుర్మిళ్ల మోహన్, పెద్దపల్లి వెంకటేశ్, అమృత రాజ్‌కుమార్, కాటం రాజు, రఫీక్‌ఖాన్, తిప్పని రామయ్య, చిట్యాల అశోక్, అడ్లకొండ రవిగౌడ్ పాల్గొన్నారు.

1వ వార్డులో..

మున్సిపాలిటీలోని 1వ వార్డు సుందరయ్య కాలనీలో నాయకులతో కలిసి విజిత్ రావు ప్రచారం నిర్వహించారు. సింగరేణి స్థలాల్లో నివాసముంటున్న వారికి పట్టాలు ఇప్పించి, ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటువేసి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుర్మిళ్ల అన్న పూర్ణ, నాయకులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, పానుగంటి సత్తయ్య, పొగాకు రమేశ్, వెంక ట్‌రెడ్డి, మొగిలి, రాజ్‌కుమార్, మేడం తిరుపతి, శెట్టి రమణ, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే సంక్షేమం

- ప్రజలో గుండెల్లో నిలిచిపోయారు..
- కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు అడిగే హక్కులేదు
- ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు
- బెజ్జూర్, చింతలమానేపల్లి మండలాల బూత్‌స్థాయి సమావేశం
- బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

బెజ్జూర్ : మాట్లాడుతున్న ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు

వాంకిడి : ఓట్లు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ అజయ్‌కుమార్, నాయకులు

బెజ్జూర్, మే 7 : సబ్బండ వర్గాల అభ్యున్నతికి కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, రాష్ట్ర ప్రజల గుండెల్లో కేసీఆరే ఉన్నారని ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు స్పష్టం చేశారు. బెజ్జూర్ మండల కేంద్రంలో మంగళవారం బెజ్జూర్, చింతలమానేపల్లి మండలాల బూత్‌స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ దండే విఠల్‌తో కలిసి సక్కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మాయ మాటలు చెప్పి, దొంగ హామీలు ఇచ్చి కాంగ్రెస్ గద్దెనెక్కిందని ఆరోపించారు. ఆ హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అలాగే బీజేపీ మత విద్వేషాలు రెచ్చగొడుతున్నదని మండిపడ్డారు. ఆ రెండు పార్టీల నాయకులకు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. ప్రజల నుంచి కేసీఆర్‌ను విడదీయడం ఆ పార్టీల వల్ల కాదని తేల్చిచెప్పారు. కేసీఆర్ బెజ్జూర్ మండల కేంద్రం నుంచి తన పాదయాత్ర మొదలు పెట్టిన సందర్భంగా ఈ ప్రాంతంలోని రైతులు, ఇతర వర్గాల వారి కష్ట సుఖాలను స్వయంగా మూశారని తెలిపారు. వారి కోసం రైతు బంధు, రైతు బీమా ధాన్యం కొనుగోలుతో పాటు పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకున్నారని చెప్పారు. అనంతరం బెజ్జూర్‌కు చెందిన 50 మంది, కుకుడకు చెందిన 20, మర్తిడికి చెందిన 30, కుశ్నపల్లికి చెందిన 30, బారెగూడకు చెందిన 30, మద్దిగూడకు చెందిన 20, గబ్బాయికి చెందిన 20 మంది బీఎస్పీ నాయకులు ఎమ్మెల్సీ దండె విఠల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ పుష్పలత, మాజీ జడ్పీటీసీ పిల్లల తిరుపతి, ఆదివాసీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు సోయం చిన్నయ్య, మాజీ ఎంపీటీసీ నాయిని భాగ్య, నాయకులు, ఖాజా సమియుద్దీన్, సామల రాజన్న, నీలాగౌడ్, డోకె రాజన్న, ఉమా మహేశ్, రంగు సురేశ్ గౌడ్, రాణా ప్రతాప్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

సక్కు గెలుపునకు కృషిచేయాలి : భూక్యా జాన్సన్ నాయక్..

జన్నారం, మే 7 : అదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి అత్ర సక్కు గెలుపునకు అందరూ కష్టపడి పనిచేయాలని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ పిలుపునిచ్చారు. జన్నారం మండల కేంద్రంలోని జ్యోతి గార్డెన్‌లో మంగళవారం ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం పోయిందని, వారి భూటకపు హామీలను ప్రజలకు వివరించాలని సూచించారు. అనంతరం స్థానిక పెట్రోల్ బంక్ నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీతీశారు. ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి అత్రం సక్కును గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మండలాధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సులుప జనార్దన్, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, కో-ఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, జిల్లా అధికా ప్రతినిధి సిటిమల భరత్‌కుమార్, ఫజల్‌ఖాన్, నర్సింహులు, రాజేశ్వర్, చెట్‌పెల్లి సత్యం పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌లో..

ఆసిఫాబాద్ టౌన్, మే 7 : ఆసిఫాబాద్ మండలంలోని గుండి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జాబరి రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ అలీబిన్ హైమద్, మాజీ సర్పంచ్‌లు జాబరి అరుణ, బలారం నాయక్, బాబురావ్, భీమేశ్, లక్ష్మీనారాయణ, నాయకులు మోహన్, మల్లేశ్, ప్రవీణ్, సాలం లక్ష్మణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాంకిడిలో..

వాంకిడి, మే 7 : వాంకిడి మండలంలోని బెండార, చిన్న బెండారలో మండలాధ్యక్షుడు జడ్పీటీసీ అజయ్‌కుమార్, జడ్పీటీసీ అజయ్ కుమార్.. పీఏసీఎస్ చైర్మన్ జబోరే పెంటు, బీఆర్ఎస్ నాయకులతో కలసి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి, ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ ఎంపీ టీసీ వినోద్, బీఆర్ఎస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షుడు ఎంగేలి రాకేశ్, రామగిరి కమాలాకర్ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెనలో..

రెబ్బెన, మే 7 :

రెబ్బెన మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోట శ్రీధర్ రెడ్డి.. నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి, ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మోజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, వైస్ ఎంపీపీ గజ్జల సత్యనారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు మల్లాజు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్‌లు పోట సుమలత, పందిర్ల వినోద, తోట లక్ష్మణ్, బీఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, మాజీ జడ్పీటీసీ అజ్మీరా బాబురావు, నాయకులు పల్లె రాజేశ్వర్‌రావు, మారిన వెంకటేశ్వర్లు, మాంతు సమ్మయ్య, పరికిపండ్ల సత్యనారాయణ, పంబాల శ్రీనివాస్, తక్కలపల్లి రాజేశ్వర్‌రావు, అక్కేవార్ దయాకర్, కుమ్మరి మల్లేశ్, మన్యం పద్మ, అసిఫ్, సంగం శంకర్, కుసుమ విజయ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి

ఆసిఫాబాద్ టౌన్, మే 7 : జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు సహకరించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే సూచించారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్‌రావ్‌తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల నిర్వహణ, పోలింగ్ ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటింగ్ పూర్తిస్థాయిలో జరిగేలా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల నాయబ్ తహసీల్దార్ జితేందర్, ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

రూ.1,52,500 సీజ్

కాసిపేట, మే 7 : కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధి సోమగూడెం చొప్పరిపల్లి సమీపంలోని చెక్‌పోస్ట్ వద్ద ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.1,52,500 సీజ్ చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. వాహనాల తనిఖీలో భాగంగా రాజంపేట్‌కు చెందిన చుంచు రాజమోళి వద్ద రూ.88 వేలు, మహారాష్ట్రకు చెందిన జుబేర్ ఖాన్ వద్ద రూ.64,500 స్వాధీనం చేసుకొని, ఎస్ఎస్‌టీ టీంకు అప్పగించినట్లు వివరించారు.

దేశాన్ని కాపాడుకోవాలంటే బీజేపీని గద్దె దించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, మే 7 : దేశాన్ని కాపాడుకోవాలంటే బీజేపీని గద్దె దించాలని సీపీఎం ఏరియా కమిటీ కార్యదర్శి దుర్గ దినకర్ కోరారు. మంగళవారం ఏరియా కమిటీ సమావేశం నిర్వహించారు. నాయకులు గొడిసెల కార్తిక్, గెడం టీకనంద్, తిరుపతి, నిఖిల్, మాలశ్రీ, శ్రావణి, శ్రీకాంత్, సతీశ్, భీం రావ్, పురుషోత్తం తదితరులున్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి

శ్రీరాంపూర్, మే 7 : ప్రజల మధ్య చిచ్చు పెట్టి, మతోన్మాద విధానాలకు పాల్పడుతున్న బీజేపీని ప్రజలు ఓడించాలన కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కోరారు. శ్రీరాంపూర్ ఆర్కే-7 గనిపై ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ద్వార సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, ఏరియా కార్యదర్శి సారయ్య, పిట్ కార్యదర్శి బీర రవీందర్, ఆకుల లక్ష్మణ్, మురళీచౌదరి, నర్సింగారావు, రాంచందర్, అఫ్రోజ్‌ఖాన్ పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT : KARIMNAGAR
I.A. NO. 43 of 2024
in
ABR No. M/KA18 of 2024
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Ramagundam. ...Disputant
AND
VEERAMALLA VENKATESHWAR RAO & Others ...Opponents
NOTICE
To:
O-1 VEERAMALLA VENKATESHWAR RAO, S/o. HANMANTH RAO, R/o. Flat No. 401, Usha Residency, Gouthami Nagar, Mancherial Dist.
You are hereby informed that in the ABR No. M/KA18 of 2024 in I.A.No. 43 of 2024 a orders before judgement has been passed against you restraining the alienation of property i.e. All That the House Property Block No. 12, House No. 12-253/20 out of Sy.No. 249, Flat No. 401 Fourth Floor, R.C.C Fourth Floor Plinth Area 940 Sq.fts., "USHA RESIDENCY" ad-measuring 29.5 (Undivided Share area) Sq.yds., = 24.66 Sq.mtrs., out of Total Land 614 sq.yds., situated at Mancherial Shivar, Code No. 98, with in the Limits of Mancherial Municipality, In the Jurisdiction of Sub-Registrar Mancherial, Dist: Registrar Adilabad and Dist: Mancherial, Sub-Dist: Mancherial. belongs to Opponent No. 1 for recovery of money, a notice was issued to you which is in same returned to this court. Hence, the above I.A. is posted on 20.05.2024 at 10:30 A.M. for your personal appearance before the Deputy Registrar of Chits, Karimnagar, if you failed to appear before this court case will be decided treating you as ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR KARIMNAGAR.**

జీవితాలను చిధిమేస్తున్న తలసేమియా

తలసేమియా బాధితులతో ఐఆర్‌సీఎస్ సభ్యులు

- రెడ్‌క్రాస్ ద్వారా 828 మంది బాధితులకు సేవలు
- నేడు అంతర్జాతీయ తలసేమియా దినోత్సవం

మంచిర్యాల ఏసీసీ, మే 7 : పిల్లలు ఎదిగే కొద్దీ తల్లిదండ్రులు సంతోషపడుతుంటారు. కానీ, అభం శుభం తెలియని చిన్నారులు ఆడుకోవాల్సిన వయస్సులో తలసేమియా భారిన పడి, ఆ బాధతో నరకయాతన అనుభవిస్తున్నారు. వయస్సు పెరిగే కొద్దీ ముప్పు ఎక్కువగా ఉంటుంది. బాధితులు 15 రోజులకోసారి రక్తం ఎక్కించుకోవాల్సి ఉంటుంది. అది ఒక్కసారో.., రెండు సార్లో.., ఏడాదో.. కాదు జీవితాంతం అదే పరిస్థితి. ఈ వ్యాధిని అరికట్టేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు అవగాహన సదస్సులు నిర్వహించినా, ఏటా బాధితుల సంఖ్య పెరుగుతూనే ఉంది. నేడు అంతర్జాతీయ తలసేమియా దినోత్సవం

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సేవలు..

తలసేమియా బాధితులకు మంచిర్యాల ప్రభుత్వ దవాఖానలోని ఇండియన్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్లడ్‌బ్యాంక్‌లో ఉచితంగా సేవలు అందుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలకు చెందిన 828 మందికి ఇక్కడ సేవలు కొనసాగుతున్నాయి. ప్రతి నెల 180 నుంచి 200 యూనిట్ల రక్తాన్ని ఉచితంగా ఎక్కిస్తున్నారు. బాధితులకు అవసరం ఉన్న రక్తం కోసం అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, బాధితులకు ప్రాణదాతలుగా నిలుస్తున్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా రూ.13 వేలు ఆర్థికసాయం అందుతున్నది.

తలసేమియా, సికిల్‌సెల్‌పై అవగాహన

ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని లయన్స్ క్లబ్ భవన్‌లో తలసేమియా, సికిల్‌సెల్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. పిల్లల వైద్యనిపుణులు, ప్రొఫెసర్ వేదవ్యాస్ జాగ్రత్తల గురించి వివరించారు. తలసేమియారాష్ట్ర కార్యదర్శి కాసర్ల శ్రీనివాస్, రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీ మధుసూదన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చందూరి మహేందర్, కోశాధికారి సత్యపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పట్టివేత

చింతలమానేపల్లి, మే 7 : గూడెం వద్ద తనిఖీల్లో 11 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. చింతలమానేపల్లి, బెజ్జూర్ మండలాల్లోని గ్రామాల నుంచి గూడెం మీదుగా మహారాష్ట్రకు బియ్యం అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీ చేయగా, ఐదు బైకులు, ఆటోల్లో బియ్యం పట్టుకున్నట్లు పేర్కొన్నారు. జునుకరి శ్రీనివాస్, తోటపల్లి భాస్కర్, డోకె ఋషి, బుర్రి అర్జయ్య, నందిపేట సంతోష్, విశ్వనాథ హరిలాల్‌పై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. బియ్యం, వాహనాలను సీజ్ చేసి, చింతలమానేపల్లి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు.

శబరిమలలో సౌకర్యాలు కల్పించాలి

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు తిరుమల్ రావు

- అఖిల భారతీయ ధర్మ ప్రచారసభ రాష్ట్ర అధ్యక్షుడు తిరుమల్ రావు

మంచిర్యాల ఏసీసీ, మే 7: తిరుమల తిరుపతి దేవస్థానంలో మాదిరిగానే శబరిమలలో అన్ని సౌకర్యాలను కేరళ రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని, భక్తులను నియంత్రించే నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నామని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ(ఏబీఏపీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల్ రావు, కార్యదర్శి పుల్లం రాజు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కేరళ ట్రావెన్ కోర్ దేవస్థానం ఏక పక్ష నిర్ణయాలు తీసుకోవద్దని, భక్తులకు సౌకర్యాలు కల్పించాలని ఏబీఏపీ సభ్యులు పాల్గొన్నారు.

నేతకాని ధ్రువీకరణ పత్రంలో సవరణపై హర్షం

దుర్గం రాజేశ్‌ను సన్మానిస్తున్న కులస్తులు

మంచిర్యాల టౌన్, మే 7 : నేతకాని కులస్తులకు రెవెన్యూ శాఖ నుంచి అందించే కుల ధ్రువీకరణ పత్రంలో అక్షర దోషాల సవరణ చేయడంపై ఆ కులస్తులు హర్షం వ్యక్తంచేశారు. ఇందుకు కృషిచేసిన నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేశ్‌ను మంగళవారం సన్మానించారు. ధ్రువీకరణ పత్రంలో నేతాని అని, నెట్‌కాని అని వస్తుండడంతో విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేశ్ ప్రభుత్వానికి విన్నవించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం నాయకులు సెగ్గం రాజేశ్, గోశ్ల రాయమల్లు, దుర్గం సంతోష్, యువరాజ్, గురువయ్య పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

కూలీలతో మాట్లాడుతున్న డీఆర్డీవో కిషన్

జన్నారం, మే 7 : మండలంలోని పొనకల్ చెరువులో ఉపాధి పనులను డీఆర్డీవో కిషన్ సందర్శించారు. కూలీలకు సౌకర్యాలు కల్పించాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కూలీలకు సూచించారు. ఆయన వెంట అడిషనల్ డీఆర్డీవో దత్తారాం, ఎంపీడీవో శశికళ, ఎంపీవో రమేశ్, ఏపీవో రవీందర్, విలాస్, కార్యదర్శి రాహుల్ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

జైపూర్, మే 7 : ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి, డీఆర్డీవో కిషన్ సూచించారు. మంగళవారం శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఇందారం ఖని-1ఏ గనిపై కార్మికులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సంక్షేమాధికారి రమేశ్, జేడీఎం రాంచందర్, కార్మికులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

శ్రీరాంపూర్, మే 7 : శ్రీరాంపూర్ ఏరియా నర్సరీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు ఇవ్వని కాంట్రాక్టర్‌పై యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కార్మికులు డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ శ్రీరాంపూర్ డివిజన్ అధ్యక్షుడు దొడ్డిపట్ల రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం కార్మికులు నర్సరీ లో ఆందోళన చేపట్టారు. కార్మికులు స్వప్న, సమ్మక్క, శారద, సుజాత, అనిత, లక్ష్మి, చిన్నక్క, బుచ్చవ్వ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నెన్నెల, మే 7 : నెన్నెల మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను బీఎస్ఎఫ్ కేంద్ర బలగాలతో కలిసి బెల్లంపల్లి రూరల్ సీఐ అష్టలుద్దీన్ పరిశీలించారు. ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ ఏసీ డేవిడ్ లాల్ తన్సీలామ, సీఐలు రాకేశ్ మిశ్రా, విపిన్ కుమార్, ఎస్ఐ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

నస్పూర్, మే 7 : జిల్లాలో అగ్నిమాపక నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని మంగళవారం జాతీయ విద్యార్థి సమాఖ్య నాయకులు అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి దేవేందర్‌కు వినతి పత్రం అందించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ, నాయకులు శివతేజ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

సిర్పూర్(టీ), మే 7 : సిర్పూర్(టీ) బస్టాండ్ చౌరస్తాలో ఆశోక్ ఆర్యా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా సంక్షేమ చలివేంద్రంను మంగళవారం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు శంకర్, నాయకులు నీరటి సత్యనారాయణ, ఒడ్డెటి నానయ్య, బండ రవి, రాజశేఖర్, సాయి, ప్రశాంత్, మహేశ్ పాల్గొన్నారు.

బాల్య వివాహాల నియంత్రణ అందరి బాధ్యత

ఆసిఫాబాద్ టౌన్, మే 7 : బాల్య వివాహాల నియంత్రణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా స్త్రీ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం బాల్య వివాహాల నియంత్రణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం భట్, బాలల సంక్షేమ సమితి చైర్మన్ వెంకటస్వామి, డీఈవో అశోక్, డివిజనల్ పంచాయతీ అధికారి సురేష్ బాబుతో కలిసి హాజరయ్యారు. బాల్యవివాహాల నియంత్రణ, నిర్మూలనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు దశరథ్, సమీర్ ఉల్లాఖాన్, ఐకేపీ ఏపీడీ రామకృష్ణ, కార్మికశాఖ కమిషనర్ మాజార్ ఉన్నిసా బేగం, డీసీపీవో మహేష్, బాల రక్ష భవన్ సిబ్బంది, జిల్లా మహిళా సాధికార సిబ్బంది, సఖీ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువకుడికి సన్మానం

జన్నారం, మే 7 : పొనకల్‌లో సోమవారం గుర్తుతెలియని వ్యక్తులు చెత్తకుప్పలో పడేసిన పసి పాపను కాపాడిన బీఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్‌ను మంగళవారం జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్‌కుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో లచ్చన్న, కొత్త శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి, ఇమ్రాన్‌లు ఉన్నారు.

రాజ్యాంగాన్ని ముట్టుకుంటే సహించం

పెంచికల్‌పేట్, మే 7 : రాజ్యాంగాన్ని ముట్టుకుంటే సహించేది లేదని ఉమ్మడి ఆద